


## నెలనెలా నవ్వుల పండగ

## మల్లాది వెంకటకృష్ణమూర్తి స్పెషల్

### బేరం



**తనింట్లో అద్దెకి** వచ్చిన ఓ కుర్రాడితో చెప్పిందో పెళ్ళికాని పిల్లల తల్లి.

"చూడు బాబూ! నాకు మొగుడులేడు. పెళ్ళికి ఎదిగిన కూతుళ్ళున్నారు. నువ్వా బ్రహ్మచారివి. పెళ్ళికొడుకుల కోసం తిరగలేను. కాబట్టి నువ్వు మా అమ్మాయిల్లో ఎవర్నయినా చేసుకుంటే తగిన కట్నమిస్తాను."

"కట్నం ఎంతిస్తారు?"

" అది నువ్వు ఏ అమ్మాయిని చేసుకుంటావనే దానిమీద ఆధారపడి ఉంటుంది. మా ఆఖరమ్మాయి వయసు ఇరవై. దాన్ని చేసుకుంటే ఐదు లక్షలు ఇస్తాను. దాని పైదాని వయసు వయసు పాతిక. పదిలక్షలు ఇస్తాను. దాని పైదాని వయసు ముప్పై. పన్నెండు లక్షలు కట్నం. దానికి పైన ఇంకోత్తుంది. దని వయసు 35. పదిహేను లక్షలు దాన్ని చేసుకునే వాడికిస్తాను.."

" అలాగా? నలభై అయిదు వయస్సుగల అమ్మాయిలెవరైనా మీకున్నారా?" ఆశగా ప్రశ్నించాడతను.

***

## చౌచౌ... ఏరుకొచ్చిన నవ్వులు

***

"ఏమయ్యా రామారావ్ పాపం మొన్న మీ నాన్నగారు పోయారటకదా. చివరి క్షణాల్లో నీకేం చెప్పారు?" అని అడిగాడు కృష్ణారావు.

"లేదండీ. ఒక్క మాట కూడా చెప్పలేదు. ఆఖరి క్షణం వరకు మా అమ్మ ఆయన పక్కనే ఉందికదండీ" అన్నాడు రామారావ్ నిట్టూరుస్తూ.

🦋🦋🦋

ఇద్దరు పడుచువాళ్ళు ఇళ్లనుంచి పారిపోయి పెళ్ళిచేసుకుందామనుకున్నారు. వాళ్ళు పెట్టుకున్న ముహూర్తం దగ్గరపడుతోంది.

"ఏమండీ ఏర్పాట్లన్నీ సరిగ్గా చేశారా?" ఆతృతగా ప్రశ్నించింది పెళ్ళికూతురు.

"ఓ! ప్రోగాం చెప్తావిను. ఇక్కడనుంచి విమానంలో మద్రాసు వెళ్ళిపోతాం. కేరళలో పెళ్ళి చేసుకుంటాం. బొంబాయిలో హనీమూన్. ఢిల్లీ నుంచి మన పెళ్ళి సంగతి పెద్దలకు తెలియజేద్దాం. క్షమించమని చండీఘర్ నుంచి ఉత్తరం రాద్దాం. కాశ్మీరుకు చేరాక ఇంటికి తిరిగి రావడానికి డబ్బు పంపమని ఎక్స్‌ప్రెస్ టెలిగ్రాం ఇద్దాం. అంతా పర్‌ఫెక్ట్ ప్లానింగ్ అనుకో"

🦋🦋🦋

కృష్ణారావు తన ప్రియురాలితో ఇచ్చకాలాడి తిరిగెళ్ళిపోతున్నాడు. ఇంటిగేటు దగ్గర పదేళ్ళకుర్రాడు అడ్డగించాడతన్ని.

"ఏయ్ మిస్టర్ నువ్వు మా అక్కయ్యతో గంటన్నర నుంచీ కబుర్లు పెట్టుకోటం చూశాన్నేను" బెదిరింపు ధ్వనిస్తోందా కంఠంలో.

"గుడ్ బాయ్‌వి కదూ. ఎవరితో చెప్పకు. ఇదిగో ఈ రూపాయి పెట్టి ఏమన్నా కొనుక్కో" కృష్ణారావు రూపాయినోటు ఆ కుర్రాడి చేతిలో పెట్టి వెళ్ళిబోయాడు.

"ఆగు.. నాకు పక్షపాతం లేదు. అందరికీ ఒకటే ఛార్జి. ఇదివరకిలా చేసిన కుర్రాళ్లంతా రెండు రూపాయలకు తక్కువ ఇచ్చేవారు గాదు"

"మీరు నిజంగా ఏకపత్నీవ్రతులేనా?" భర్తనడిగింది ఓ సీతాదేవి.

"అదొక ప్రశ్నా?"

"ఇలా నా మొహం చూసి చెప్పండి. మీరు మీ జీవితంలో మరొక ఆడదాన్నెప్పుడూ ముద్దు పెట్టుకోలేదని. ఊ.. చెప్పండి" గద్దించింది.

రామయ్య ఒక క్షణం ఆలోచించి "నిజం చెప్పాల్సి వస్తే ఒకావిడను మట్టుకు ఒకప్పుడు రోజూ ముద్దుపెట్టుకునేవాణ్ణి" అన్నాడు.

కోపం నడినెత్తికొచ్చేసింది భార్యామణికి "ఎవత్తె అది? ఎక్కడుంది చెప్పండి. నా సంసారంలో చిచ్చుబెడుతుందా? దాని పీక నులిమేస్తాను. ఎవత్తది?"

"నీకూ తెలుసుగదే పూర్వం మనం అద్దెకున్న ఇంటివాళ్ళ పాపను రోజూ ముద్దాడేవాళ్ళంకదా అలా అంటావేం"

మల్లెపువ్వులాంటి జుబ్బా, కుచ్చెళ్ళు నేలమీద జీరాడుతున్న గ్లాస్కో పంచె ధరించాడాయన. కళ్ళకు కూలింగ్ గ్లాసెస్ తగిలించి వున్నాయి. ఒక చేతిలో సిగరెట్ పాకెట్, లైటర్ పట్టుకున్నాడు. చుట్టుపక్కలవాళ్ళు తనను చూస్తున్నారో లేదో గమనించుకుంటూ ఠీవిగా, దర్పంతో పెద్ద పుస్తకాల షాపులో అడుగుపెట్టాడు.

అటూ యిటూ ఒక క్షణం పరికించి చూసి, ఒక కౌంటర్ దగ్గరకెళ్ళాడా మహాశయుడు.

"ఆధునిక సాహిత్యం ఏముంది మీ దగ్గర?"

సేల్స్‌మన్ గబగబా నాలుగు పుస్తకాలు తెచ్చి అతనిముందు పెట్టాడు.

వాటి పేర్లు... జయమాలిని జీవిత చరిత్ర, సెక్స్ దారుఢ్యానికి ఏడుపాఠాలు, దెయ్యంతో ఒక రాత్రి.

రాముడికి ఆ లెక్క చెప్పీ చెప్పీ మాష్టారుగారికి విసుగు పుట్టింది.

"నీకీ లెక్కలు అర్ధమయేలా చెప్పటం మనుషులవల్ల కాదు. గాడిదలే కావాలి" అన్నాడాయన.

"అవునండీ ఈ సంగతి ముందు తెలిన తర్వాతే మీ దగ్గరకు పంపాడట మా నాన్న."

COMMENTS